జర్నలిస్ట్ వార్త
మంగళవారం 31 డిసెంబర్ 2024

# మద్యం తాగి వాహనం నడుపవద్దు

## -ఎస్ఐ కొండలరావు



తల్లాడ /డిసెంబర్30(జర్నలిస్ట్ వార్త):మద్యం తాగి వాహనం నడుపవద్దని ఎస్ఐ కొండలరావు అన్నారు. సోమవారం ఎస్సై కొండలరావు మాట్లాడుతూ యువత కొత్త సంవత్సరం రోజున మితిమీరి మద్యం తాగి రోడ్ల మీదకు రావడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. గతంలో అనేక ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగి అనేక మంది జీవితాలు నాశనం అయ్యాయని పేర్కొన్నారు. గత ఏడాది రోడ్డు ప్రమాదాల్లో దేశ వ్యాప్తంగా మరణించిన వారిలో ఎక్కువ మంది యువతే నని ఆవేదన వ్యక్తం చేశారు.డిసెంబర్ 31 రాత్రి ప్రజలు ఎవ్వరు కూడా రోడ్డు మీదకి రాకుండా తమ తమ గృహాలల్లో ఉండి కుటుంబ సభ్యులతోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని తెలియజేశారు.యువత దేశానికి ఎంతో ఉపయోగకరమన్నారు. తప్పుడు మార్గంలో వెళ్లకుండా తల్లిదండ్రుల మాట విని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అందుకోవాలని యువతకు సందేశాన్ని ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తల్లాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంత్సరం నిబంధనలు ఉల్లంగిస్తే కేసులు తప్పవు

## - ఎస్సై డి హరిత




కల్లూరు పట్టణం/డిసెంబర్30(జర్నలిస్ట్ వార్త):నూతన సంత్సరం నిబంధనలు ఉల్లంగిస్తే కేసులు తప్పవని ఎస్సై డి హరిత అన్నారు. సోమవారం కల్లూరు మండల పరిధిలో గ్రామాలలో నూతన సంవత్సర వేడుకల పై కల్లూరు పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్సై డి హరిత తెలిపారు. రెస్టారెంట్ల పై, హొటల్స్, మద్య దుకాణలు, బెల్ట్ షాపులు పై ప్రత్యేక మైన ద్రుష్టి పెట్టినట్టు ఎస్సై తెలిపారు. చట్టానికి వ్యతిరేకంగా నడిస్తే అది మా దృష్టికి వస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.కల్లూరు మండల ప్రజలకు డిసెంబర్ 31 సందర్భంగా పోలీసువారి విజ్ఞప్తి మేరకు డిసెంబర్ 31 రోజు రాత్రి ఒంటి గంట తర్వాత ఎవరు కూడా అనవసరంగా రోడ్లపై తిరగకూడదన్నారు. మద్యం సేవించి, వాహనాలని రోడ్లపై నడపరాదన్నారు. వాహనాలకు సైలెన్సర్స్ తీసివేసి విపరీతమైన శబ్దాలు చేస్తూ, బైక్ రేసింగ్ లు చేయడం నిషేధంమన్నారు. రోడ్లపై కేక్ కటింగ్స్, బాణాసంచా కాల్చడం గాని, మద్యం సేవించి చిందులు వేయటం కానీ, రోడ్లపై విచ్చలవిడిగా తిరగడం గాని చేయకూడదని తెలిపారు. అసాంఘిక నృత్య ప్రదర్శనలకు, డి జె లకు అనుమతి లేదన్నారు. 31తేది రాత్రి కల్లూరు ప్రతి సెంటర్లో ముమ్మరంగా వాహనాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టుబడిన వాహనాలను సీజ్ చేసి జరిమానా, జైలు శిక్ష వేయనునట్లు తెలిపారు. విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, డిసెంబర్ 31 పేరుపై అనవసరమైన ఆర్భాటాలకు పోయి మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవధన్నారు. కుటుంబంలో సంతోషం నింపుతూ కొత్త సంవత్సరానికి ఆహ్వాన పలికే విధంగా, మీరందరూ మీ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని తెలిపారు.

# ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతిపత్రం అందజేసిన బోథ్ మండల సిపిఐ నాయకులు




బోథ్/ డిసెంబర్30(జర్నలిస్ట్ వార్త): సిపిఐ 100 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా నల్గొండ సమావేశంలో పాల్గొన్న బోథ్ మండలనాయకులు బోథ్ నియోజకవర్గా ని రెవెన్యూ డివిజన్ గా మార్చాలని ఈ విషయాన్నీ అసెంబ్లీలో ప్రస్తావించాలని సీపీఐ ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బోత్ రెవెన్యూ డివిజన్ పరిపాలనా ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి, పాలనను మెరుగుపరచడానికి బోత్‌లో రెవెన్యూ డివిజన్‌ను, ప్రజల భద్రతను పెంచడానికి అగ్నిమాపక కేంద్రం నిర్మాణం. డిగ్రీ కళాశాల స్థానిక యువతకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు డిగ్రీ కళాశాల ఏర్పాటు. మినీ స్టేడియం ప్రాంతంలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించడానికి మినీ స్టేడియం లాటివి అభివృద్ధి చేసే విదంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్. దాస్.భోజన్న. నరేష్. మున్సిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ మిషన్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్

### - గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న పారిశుద్ధ్య విధానాల వివరణ

### - ఢిల్లీ నుండి ఎస్బిఎం జాయింట్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్




**వరంగల్ బ్యూరో/జర్నలిస్ట్ 30,(జర్నలిస్ట్ వార్త):** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ (ఎస్బిఎం)కార్యక్రమంలో భాగంగా ఆయా రాష్ట్రాలు అమలు చేస్తున్న వినూత్న విధానాలను తెలుసుకోవడానికి సోమవారం న్యూ ఢిల్లీ నుండి స్వచ్ఛ భారత్ మిషన్( గ్రామీన్) జాయింట్ సెక్రటరీ జితేంద్ర శ్రీవాత్సవ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డా: సత్య శారదా హాజరై ఎస్ బి ఎం- గ్రామీన్ లో భాగంగా జిల్లాలో చేపట్టి అమలుచేస్తున్న పారిశుధ్య విధానాలను వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర పారిశుధ్య నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ట్రాక్టర్ల ద్వారా చెత్త సేకరణ చేయడం తో పాటు తడి పొడి చెత్తను వేరుగా సేకరించి తడి చెత్తను డంపింగ్ షెడ్ కు తరలించి ఎరువుగా మార్చడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భం గా వివిధ రాష్ట్రాలకు చెందిన కలెక్టర్లు అధికారులు చేపట్టి అమలు చేస్తున్న పారిశుధ్య విధానాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఎ కౌసల్య దేవి, డి పి ఓ కల్పన, ఎస్ బి ఏం కన్సల్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ మోడరన్ హౌస్ భవన నిర్మాణ పనులు

కల్లూరు /డిసెంబర్ 30(జర్నలిస్ట్ వార్త):
కల్లూరు పట్టణం ఎంపీడీఓ కార్యాలయం లో ఇందిరమ్మ మోడరన్ హౌస్ భవన నిర్మాణ పనులు సోమవారం శర వేగంగా జరుగుతున్నాయి.కొద్ది రోజుల క్రితం తెలంగాణా రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు భూమి పూజా శంకుస్థాపన కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ,సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. ఆ ఇందిరమ్మ మోడరన్ హౌస్ భవన నిర్మాణం పనులు శరవేగగా జరుగుతున్నాయి.

# ఎస్ టి యు టి ఎస్ 2025 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ




రాయపర్తి/డిసెంబర్ 30(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో రాష్ట్రోపాధ్యాయ సంఘం తెలంగాణ స్టేట్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ని సోమవారం మండల ఎంఈఓ నోముల రంగయ్య,ఎస్ టియు టిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మధులిమయే లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మధులిమయే మాట్లాడుతూ 317 ద్వారా స్థానచలనం చెందిన ఉద్యోగుల స్థానికత పట్ల ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు.కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులను విధులు నిర్వర్తించుటకు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని, ఎస్ ఎస్ ఎ ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్ టి యు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సునీత, రాయపర్తి మండలం అధ్యక్షులు పనికర వెంకన్న , ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళను వేదిస్తున్న వ్యక్తుల పై కేసునమోదు

కల్లూరు/డిసెంబర్ 30(జర్నలిస్ట్ వార్త):
కల్లూరు మండల పరిధిలో ఓ వివాహిత మహిళను తమ కోరిక తీర్చమంటూ అసభ్యంగా ప్రవర్తించిన ఎలగాల గోపి, తోడేటి సురేష్ ల పై సదరు మహిళ ఇచ్చిన పిటిషన్ పై సోమవారం ఎస్సై హరిత ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు.

# ప్రజలు అందజేసిన అర్జీలను త్వరగా పరిష్కరించాలి

### - సంబంధిత అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రావిణ్య



హనుమకొండ/డిసెంబర్ 30,(జర్నలిస్ట్ వార్త): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి రెవెన్యూ, తదితర సమస్యలు పరిష్కరించాలని విన్నవిస్తూ జిల్లా కలెక్టర్ కు ప్రజలు అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజల నుండి వివిధ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ 140 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వై.వి. గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, డీఆర్డీవో మేన శ్రీను, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మిషన్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ అందజేత




నలగొండ/ డిసెంబర్ 29 (జర్నలిస్ట్ వార్త): మిర్యాలగూడ పట్టణంలోని ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా కుట్టు మిషన్ శిక్షణ,క్లాత్ కటింగ్,కుట్టడం వంటి అన్ని రకాల కుట్టు మిషన్ శిక్షణ ను ఉచితంగా శిక్షణ పొందిన మహిళలకు శనివారం నేతాజీ కూరగాయల మార్కెట్ ప్రెసిడెంట్ అహ్మద్ చావుష్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా తమ సొంత కాళ్ళ మీద తాము నిలబడటం కోసం మా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ను ఇచ్చినట్లు వారు తెలిపారు. మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రియాజ్,మహముద్, మస్తాన్వలి ఉల్లా,సుంకు శ్రీనివాస్,బాసిద్,,గోరే,చౌదరి,కౌన్సిలర్ జానీ,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి మండల ముఖ్య అధికారులు గైరహాజర్

### - నిర్వీర్య పరుస్తున్న ప్రజావాణి కార్యక్రమం




**కల్లూరు పట్టణం /డిసెంబర్ 30(జర్నలిస్ట్ వార్త):** సోమవారం ఉదయం 10గంటలకు ప్రారంభమైన, ప్రజావాణి కార్యక్రమానికి ముఖ్య మండల అధికారులు గైర్ హాజరయ్యారు. ప్రజావాణిలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారులు, పై అధికారుల ఆదేశాలను తోసిపచ్చి గైరాజరవుతున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు, ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వీర్య పరుస్తున్నారు. ప్రజావాణి అంటూ ప్రకటననిస్తూ అధికారులు రాకపోతే తమ సమస్యలు ఎట్లా పరిష్కారం అవుతాయని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఎండిఓ, వైద్య శాఖ నుంచి డాక్టర్లు, ఎంపీ ఓ, ఎంఈఓ, ఏపిఎం పలువురు అధికారులు సమయం మధ్యాహ్నం 12:10 నిమిషాలు అవుతున్న ఇంతవరకు హాజరు కాలేదు. గైర్హాజరైన అధికారుల వివరాలను జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని, తహసిల్దార్ సాంబశివుడు తెలిపారు.

# చాపల చెరువు కాపలాకి వెళ్లిన వ్యక్తి మృతి




కల్లూరు /డిసెంబర్30(జర్నలిస్ట్ వార్త):
కల్లూరు మండలం ముగ్గు వెంకటాపురం గ్రామ పంచాయితీ కి చెందిన అక్కల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి సోమవారం మహాలింగం కుంట చాపల చెరువులో వల లో కాళ్ళు చిక్కుకుని మృతి చెందాడు .మృతుని భార్య అక్కల లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం భర్త అక్కల వెంకటేశ్వర్లు తండ్రి కృష్ణయ్య 28-12-2024 న రాత్రి 8:30 సమయంలో ముగ్గు వెంకటాపురం గ్రామంలో గల మహాలింగం కుంట చేపల చెరువు వద్దకు కాపలాకు వెళ్ళగా 29-12-2024న ఉదయం 6 గంటల సమయంలో మెరుగు గోపి చెరువు వద్దకు వెళ్లి చూడగా చెరువు కట్టపై చెప్పులు చొక్కా కనపడగా అక్కల వెంకటేశ్వర్లు గురించి కేకలు వేయగా కనిపించలేదని చెరువులో ధర్మకోల్ షీట్ పడవ ఉండటంతో అనుమానం వచ్చి చెరువులో దిగి చూడగా చెరువులో ఉన్న వలను లాగి చూడగా అక్కల వెంకటేశ్వర్లు కాళ్లకు వల చిక్కుకొని చెరువులో చనిపోయినాడు అని ఫిర్యాదిరాలు అక్కల లక్ష్మి ఫిర్యాదు మేరకు కల్లూరు ఎస్సై డి. హరిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు

### - సందర్శించిన అధికారులు

హనుమకొండ/డిసెంబర్ 30,(జర్నలిస్ట్ వార్త): పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సోమవారం స్టాల్ ఏర్పాటు చేశారు. మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల ప్రతినిధులు తయారు చేసిన కాటన్ దుస్తులు, పచ్చళ్ళు, కాటన్ బ్యాగులు విక్రయించేందుకు ఏర్పాటు చేసిన స్టాల్ ను డీఆర్వోవై. వి. గణేష్, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతరాత్ర అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు రజిత, రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎగుమతి చేసే ఉత్పత్తులకు అన్ని వసతులు కల్పిస్తాం

### - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ/డిసెంబర్ 30,(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా నుంచి ఎగుమతి చేసే ఉత్పత్తులను ఎక్కువ చేయటానికి అన్ని వసతులు కల్పిస్తామని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగిన జిల్లా ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎగుమతి చేసే ఉత్పత్తుల యొక్క పరిమాణాన్ని అయా ఎగుమతులు అసోసియేషన్ ద్వారా సేకరించి తెలియజేయాలని, సంబంధిత ఉప సంఘాలలో చర్చించి, నివేదిక సమర్పించాలని అన్నారు. ముఖ్యంగా జిల్లా నుంచి బియ్యం, గ్రానైట్, మిరపకాయలు, టెక్స్ టైల్ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. ఎగుమతి దారుల సమస్యలను తెలియజేయాల్సిందిగా సూచించారు. ఎగుమతి చేయుటకు వీలైన ఉత్పత్తుల వివరాలను నివేదికలో పొందుపరచాలన్నారు. పత్తి మిర్చి, ధాన్యము పండించే రైతులకు అవగాహన కల్పించి, నాణ్యమైన ఉత్పత్తులను ఎగుమతి చేయుటకు ప్రోత్సహించవలసిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఉపసంచాలకులు డిజిఎఫ్టి శైలజ హైదరాబాద్ నుంచి వర్చువల్ గా, ఎల్డియం శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రధర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

